క్లుప్తంగా

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 5 అర్జీలు

హనుమంతునిపాడు: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 5 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ బి.దిలీప్‌కుమార్ తెలిపారు. భూ సమస్య, భూమి ఆన్‌లైన్ చేయాలని అర్జీలు వచ్చాయని, వాటిని పరిష్కరిస్తామన్నారు.

వలేటివారిపాలెం: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు నాలుగు అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ షేక్ అబ్దుల్ హమీద్ తెలిపారు. బడేవారిపాలెం, కొండరెడ్డిపాలెం, అయ్యవారిపల్లి, రామచంద్రపురం గ్రామాల నుంచి భూ సర్వే కోసం అర్జీలు వచ్చాయన్నారు. సచివాలయాల సర్వేయర్ల ద్వారా త్వరితగతిన భూ సర్వే చేయిస్తామని హామీ ఇచ్చారు.

చెన్నైలో కనిగిరి యువకుడు మృతి

- భౌతికకాయానికి దద్దాల నారాయణ నివాళి



నివాళులర్పిస్తున్న దద్దాల నారాయణ యాదవ్, కస్తూరిరెడ్డి

కనిగిరి రూరల్: చెన్నైలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కనిగిరి మండలం జమ్మలమడక పంచాయతీ వెల్లంవారిపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు పొదిలి ఆదాం కుమారుడు పొదిలి నరేష్(24) ఆదివారం మృతి చెందాడు. సోమవారం వెల్లంవారిపల్లిలో పొదిలి నరేష్ భౌతిక కాయాన్ని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, సర్పంచ్‌లు పాశం కొండయ్య, బత్తుల కొండయ్య, రైతు సంఘం అధ్యక్షుడు పోలక సిద్దారెడ్డి, మాజీ ఎంపీటీసీ మన్నెపల్లి పేతూరు, పి సమాధానం ఉన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి స్వామి

సింగరాయకొండ: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డీబీవీ స్వామి పేర్కొన్నారు. మండలంలోని కలికవాయ గ్రామంలో సోమవారం వడ్డెర ఆత్మీయ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ.. ఉచిత ఇసుక పాలసీ తీసుకొచ్చి భవన నిర్మాణాలకు ఊతమిచ్చామని చెప్పారు. కార్మికులకు ఇన్సూరెన్స్ కల్పించేందుకు సీఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. టీడీపీ రాష్ట్ర నాయకులు దామచర్ల సత్య, పార్టీ నాయకులు, వడ్డెరలు పాల్గొన్నారు.

సెల్‌టవర్ పనుల అడ్డగింత

- కమిషనర్ వైఖరిపై ప్రజల నిరసన



నిరసన తెలుపుతున్న వార్డు ప్రజలు

కనిగిరి రూరల్: పట్టణంలోని కొత్తపేట ఆర్టీసీ డిపో ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్‌ను సోమవారం స్థానికులు అడ్డుకున్నారు. సెల్ టవర్ ఏర్పాటుతో అనారోగ్య సమస్యలు వస్తాయని, రేడియేషన్ ప్రభావంతో తీవ్ర దుష్పరిణామాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆరోపిస్తూ నినాదాలు చేస్తూ పనులను అడ్డుకున్నారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న కమిషనర్ సెల్‌టవర్ నిర్మాణం వల్ల ఎటువంటి నష్టం లేదని యథావిధిగా పనులు చేయాలని సంబంధిత టవర్ నిర్మాణ దారులకు తెలిపారు. దీంతో స్థానికులు కమిషనర్ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆందోళన చేస్తుంటే పట్టించుకోకుండా కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు.

పింఛన్ల పథకంపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్

కనిగిరి రూరల్: వితంతు పింఛన్ల పథకంపై అవగాహన కల్గి ఉండాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక కాశిరెడ్డి కాలనీ(గిరిజనుల కాలనీ)లో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం, న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ అర్హత ఉండి పింఛన్ రాని వారు తిరిగి దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

ప్రారంభించేదెప్పుడు..?

- ప్రారంభానికి నోచుకోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లు
- చాలీచాలని గదుల్లో వైద్యసేవలు
- వసతుల లేమితో సిబ్బంది, రోగులకు తిప్పలు
- త్వరితగతిన ప్రారంభించాలని కోరుతున్న ప్రజలు



పూర్తయిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (వైఎస్సార్‌హెల్త్‌క్లినిక్)

పామూరు: ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్) నిర్మాణాలు పూర్తయినా ప్రారంభానికి నోచుకోకపోవడంతో వైద్యసిబ్బంది, రోగులు వసతుల లేమితో ఇబ్బందులు పడుతున్నారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వైద్యరంగానికి అధిక ప్రాధాన్యం ఇచ్చింది. పట్టణ ప్రాంతాలకే పరిమితమైన మెరుగైన వైద్య సేవలను గ్రామీణ ప్రాంతాలకు కూడా శాశ్వతంగా విస్తరించేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా గ్రామీణులకు అందుబాటులో హెల్త్ క్లినిక్‌ల ఏర్పాటును ప్రారంభించింది. గతంలో పల్లె ప్రాంతాలకు వారానికి ఒకసారి ఏఎన్‌ఎంలు వచ్చి ప్రజల ఆరోగ్య స్థితిగతులను వాకబు చేసి అవసరమైన వారికి ఒకటో రెండో రకాల మందులు ఇచ్చి వెళ్లేవారు. మిగతారోజుల్లో పల్లె ప్రజలకు ఏ చిన్న జబ్బు వచ్చినా సమీపంలోని పట్టణప్రాంత వైద్యశాలలకు పరిగెత్తాల్సి వచ్చేది. దీన్ని గమనించిన అప్పటి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం గ్రామాల్లో శాశ్వతంగా వైద్య సేవలందించేందుకు వీలుగా విలేజ్ హెల్త్‌క్లినిక్‌లను ఏర్పాటుచేసింది. దీని కోసం రూ.20.80 లక్షల ఉపాధి నిధులతో ఒక్కో భవన నిర్మాణాన్ని నిర్మిస్తోంది. కనిగిరి నియోజకవర్గానికి 86 హెల్త్ క్లినిక్‌లు మంజూరు కాగా ఇప్పటికే 49 భవన నిర్మాణాలు పూర్తి కాగా 37 భవనాల నిర్మాణం వివిధ దశల్లో ఉంది. ఒక్కో హెల్త్ క్లినిక్‌లో ఎంఎల్‌హెచ్‌పీతో పాటు, ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు విధులు నిర్వహిస్తారు. అక్కడ వివిధ రకాల వైద్య పరీక్షలు చేయడంతో పాటు అవసరమైన మందులను ఉచితంగా అందజేస్తున్నారు.

సేవలు ఇలా...

- సుమారు 2 వేల నుంచి 3 వేల జనాభా కలిగిన ప్రతి గ్రామ సచివాలయం పరిధిలో విలేజ్ హెల్త్ క్లినిక్ ఉంటుంది.
- గ్రామీణ ప్రాంతాలకు చెందిన వృద్ధులు, గర్భిణులకు నిరంతరం వైద్యబృందం, అందుబాటులో ఉంటు వైద్యసేవలు అందిస్తున్నారు.
- విలేజ్‌హెల్త్ క్లినిక్ పరిధిలో ఆరోగ్యశ్రీ, శస్త్ర చికిత్స చేయించుకున్న రోగులను, పక్షవాతం, ఇతర రోగాలతో మంచానికి పరిమితమై కేంద్రాల వద్దకు రాలేని పరిస్థితుల్లో ఉన్న రోగులను పరిక్షించేందుకు ఇంటింటికి వెళ్లి వైద్యులు సేవలు అందిస్తుంటారు.
- ఆయా సెంటర్ల పరిధిలో ప్రతి నెలలో రెండు పర్యాయాలు ప్రభుత్వం నియమించిన వైద్యులు 104 వాహనంద్వారా వచ్చి వైద్యసేవలు అందిస్తున్నారు. వైద్యులు సూచించిన వైద్యపరీక్షలు చేసి మందులను ఉచితంగా అందిస్తున్నారు.
- హెల్త్ సెంటర్‌లలో 14 రకాల వైద్యపరీక్షలు నిర్వహిస్తారు.

సచివాలయం గదిలో వైద్యసేవలు అందిస్తున్నాం



ప్రస్తుతం సచివాలయంలోని ఓ గదిలో వైద్యసేవలు అందిస్తున్నాం. ప్రతిరోజు వైద్యం కోసం 20 మంది వరకు వస్తున్నారు. వారికి అవసరమైన పరీక్షలు నిర్వహించి మందులు ఇస్తున్నాం.
– అనూష, ఎంఎల్‌హెచ్‌పీ, పామూరు

త్వరితగతిన హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించాలి



హెల్త్ క్లినిక్‌ల నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తోంది. గతంలో ఎన్నికల కోడ్‌దృష్ట్యా భవనాల ప్రారంభం కాలేదు. నూతన పాలకులు హెల్త్ సెంటర్లను ప్రారంభించి మెరుగైన వైద్యసేవలు అందేలా చూడాలి.
– పోతుల ప్రభాకర్, పామూరు

49 భవనాలు పూర్తయ్యాయి

కనిగిరి నియోజకవర్గంలో మొత్తం 86 భవనాలకు గాను 49 భవనాల నిర్మాణం పూర్తయ్యాయి. కొన్నింటిలో విద్యుత్, చిన్న చిన్న పనులు పెండింగ్ ఉన్నాయి. నిధులు వచ్చిన వెంటనే అన్ని భవనాల నిర్మాణం పూర్తిచేస్తాం.
– ఆదిశేషు, పీఆర్ డీఈ, కనిగిరి

పంచాయతీల అభివృద్ధికి సహకరించండి



మాట్లాడుతున్న ఎంపీపీ ప్రకాశం

కనిగిరి రూరల్: గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ దంతులూరి ప్రకాశం మాట్లాడుతూ అభివృద్ధి ప్రణాళికల తయారీని ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు సమష్టిగా తయారు చేయాలన్నారు. ఈఓపీఆర్‌డీ అన్నమ్మ మాట్లాడుతూ పంచాయతీల్లో అమలు చేయాల్సిన వివిధ రకాల పనులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఓ ఫ్రాన్సిస్ బాబు, సీనియర్ అసిస్టెంట్ ఖాదర్‌బాషా, కోర్సు డైరెక్టర్, సహాయ కోర్సు డైరెక్టర్లు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణలో గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికల తయారు, పారిశుధ్య నిర్వహణ, చెత్త నుంచి సంపద తయారీపై శిక్షణ ఇస్తామన్నారు. ఈఓపీఆర్డీ షేక్ షరీఫ్, ఏఓ కేవీ కృష్ణారావు పాల్గొన్నారు.

సర్దుబాటు ప్రక్రియ వాయిదా వేయండి

సీఎస్‌పురం(పామూరు): జీఓ నం.117ను రద్దు చేసి తదుపరి మాత్రమే పని సర్దుబాటు చేయాలని అప్పటి వరకు ఈ ప్రక్రియను వాయిదా వేయాలని ఫ్యాప్టో మండల నాయకులు సోమవారం ఎంఈఓ రాజాల కొండారెడ్డికి వినతిపత్రం అందజేశారు. గతంలో ఉన్న ఉత్తర్వులు జీఓ 53 ప్రకారం సర్దుబాటు చేయాలని, పీహెచ్‌సీ వారికి మినహాయింపు ఇవ్వాలని సర్దుబాటు ప్రక్రియను మాన్యువల్‌గా నిర్వహించాలని వారు కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘాల నాయకులు షేక్.నాయబ్ రసూల్, జె.వెంకట్రావు, తోట శ్రీనివాసులు, షేక్.పాదుషా, పి.మాలకొండయ్య, ఎస్.వెంకట్రామయ్య, జి.రమాక్రిష్ణ, ఎన్ తిరుపతయ్య పాల్గొన్నారు.

పీసీపల్లి: సర్దుబాటు ప్రక్రియను బహిష్కరిస్తూ ఎఫ్‌ఏపీటీఓ సంఘం పిలుపు మేరకు సోమవారం ఎంఈఓ శ్రీనివాసాచారి, సంజీవ్‌లకు మండల నాయకులు నరసింహారెడ్డి, ప్రసాద్, పోతులూరయ్య వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్టీయూ, యూటీఎఫ్, బీటీఏ, ఏపీటీఎఫ్ నేతలు పాల్గొన్నారు.


విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం



ఏఐఎస్‌ఎఫ్ జెండా ఆవిష్కరణలో విద్యార్థి సంఘ నాయకులు

కనిగిరి రూరల్: విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటాటు చేసేదే ఏఐఎస్‌ఎఫ్ అని సంఘ మాజీ జిల్లా అధ్యక్షుడు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ యాసీన్ అన్నారు. ఏఐఎస్‌ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సయ్యద్ యాసీన్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రోద్యమంలో ఏఐఎస్‌ఎఫ్ కీలక పాత్ర పోషించిందన్నారు. నేటి విద్యార్థి, యువత చదువుతో పాటు సమాజంలోని రుగ్మతలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తొలుత ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి సీహెచ్ పవన్ కళ్యాణ్ జెండాను ఆవిష్కరించారు. డీఏహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు పందిటి మోహన్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి గుజ్జుల బాలిరెడ్డి, ఎస్టీయూ రాష్ట్ర మాజీ నాయకులు బ్యాంగి సుబ్రహ్మణ్యం, విద్యార్థి సమాఖ్య నాయకులు సయ్యద్ ఇర్ఫాన్, గూడూరు సురేష్, ఎస్‌కే తాహిద్, ఎస్‌కే సబీహా, ఏ భాగ్య పాల్గొన్నారు.

కనులపండువగా గంగాభవానీ తిరునాళ్ల



గంగాభవాని మూల విగ్రహమూర్తి



పొంగళ్లతో ఆలయానికి తరలివస్తున్న భక్తులు

పామూరు: మండలంలోని వగ్గంపల్లి గంగాభవానీ ఆలయంలో గంగాభవానీ తిరునాళ్ల, అమ్మవారి శ్రావణమాసపు పసుపు కుంకుమ ఉత్సవం సోమవారం కనులపండువగా సాగింది. అర్చకులు గంగాభవాని మూల విగ్రహమూర్తికి అభిషేకం చేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి కుంకుమపూజ నిర్వహించారు. భక్తులు పొంగళ్లతో ఉత్సవంగా ఆలయానికి చేరుకొని చేరుకొని పొంగళ్లను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం గంగాభవాని ఉత్సవమూర్తికి మేళతాళాలు, మంగళవాయిద్యాలతో వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం జాజుల మాలకొండయ్య, గురవమ్మ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్ జాజుల మాల్యాద్రి, మల్లీశ్వరి, గుమ్మల్ల వెంకట నరసింహులు, భక్తులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి



మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు

సీఎస్‌పురం(పామూరు): ఉపాధి హామీ కూలీల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ జనరల్ బాడీ సమావేశం పొదిలి నరసింహులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధి కూలీలు పనిచేసిన రెండు వారాల్లో బిల్లులు చెల్లించాలని ఉపాధి చట్టంలో ఉన్నా ప్రభుత్వం కూలీలకు వేతనాలు చెల్లించడం లేదన్నారు. వెంటనే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉపాధి పనులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం పనులు నిలుపుదల చేశారని, వర్షాలు పడి భూమి పదునెక్కి బాగా పని జరిగే కాలంలో, అలాగే వ్యవసాయ పనులు లేని కాలంలో జరపాల్సిన పనులను రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గిన అధికారులు పనులు కొనసాగించలేదని వెంటనే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని కూలీలకు ఉపాధి పనులు కల్పించాలన్నారు. సమావేశంలో ఊసా రాజ్యలక్ష్మి, మోహన్, తిరుపతమ్మ, నాగమ్మ, పోలయ్య, అన్నయ్య, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



సీఎస్‌పురం కేజీబీవీలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్సై, ఎస్‌ఓ



పీసీపల్లిలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై

పీసీపల్లి: విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్సై రమేష్‌బాబు అన్నారు. స్థానిక జూనియర్ కాలేజీలో విద్యార్థులకు చట్టాలు, సెక్షన్లు, మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ సూర విజయ శంకర్, పావల్ల శివశంకర్ పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందులో విద్యార్థులు భాగస్వాములు కావాలని ఎస్సై బి.ప్రేమ్‌కుమార్ అన్నారు. స్థానిక కేజీబీవీ విద్యాలయంలో సోమవారం విద్యాలయ ఎస్‌ఓ షేక్.రేష్మ అధ్యక్షతన విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వల్ల నష్టాలు, సోషల్‌మీడియా పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మత్తుపదార్థాలకు విద్యార్థులు, యువత బానిసలైతే వారి జీవితం దుర్భరంగా మారుతుందన్నారు. సోషల్ మీడియా వింత పోకడలు అవలంబిస్తోందని, సోషల్ మీడియాలో పోస్టింగులు, మెసేజ్‌లు పెట్టడం వంటివి సరికాదన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మెరుగైన ఫలితాలతో భావిజీవితం ఆనందమయం చేసుకోవాలన్నారు.

‘మీ కోసం’ వచ్చాం.. ‘మా కోసం’ వెళ్తున్నాం!



మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ ఒక్కరే ఉన్న దృశ్యం

సింగరాయకొండ: మీ కోసం కార్యక్రమంలో అధికారుల హాజరు తీరుపై ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీ కోసం కార్యక్రమానికి మూడు అర్జీలు వచ్చాయి. సోమరాజుపల్లికి చెందిన వ్యక్తి తన భూమికి హద్దులు చూపించాలని, బింగినపల్లికి చెందిన రైతు తన పొలానికి నీరు రాకుండా పంట కాలువను పూడ్చారని, సర్వే చేసి పంట కాలువను పునరుద్ధరించి ఆదుకోవాలని, పాకలకు చెందిన వ్యక్తి సర్వే నంబర్ 44లోని స్థలాన్ని శ్మశాన వాటికకు కేటాయించాలని అర్జీ ఇచ్చారు. కార్యక్రమానికి మత్స్యశాఖ, వ్యవసాయశాఖ, విద్యుత్, గృహనిర్మాణ శాఖ, పశువైద్యాధికారి, ఏపీఎం, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ హాజరైనప్పటికి వీరు కేవలం కొంతసేపు మాత్రమే ఉండి వెళ్లిపోయారని ప్రజలు విమర్శిస్తున్నారు. కేవలం ఇన్‌చార్జి తహసీల్దార్ తన్నీరు వెంకటేశ్వరరావు మాత్రమే ఈ కార్యక్రమంలో చివరి వరకు ఉన్నారు. వాస్తవానికి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొనాల్సి కొందరు చుట్టపు చూపుగా వచ్చి వెళ్లడం విమర్శలకు తావిచ్చింది.

వార్డు కౌన్సిలర్ నాగమ్మ మృతి



నాగమ్మ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న దద్దాల నారాయణ, నేతలు

కనిగిరి రూరల్: పట్టణంలోని 3వ వార్డు కౌన్సిలర్ పెన్నా నాగమ్మ(75) అనారోగ్యంతో మృతి చెందారు. శంఖవరంలో నాగమ్మ భౌతిక కాయాన్ని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుమారుడు పెన్నా ఏడుకొండలను, కుటుంబసభ్యులను ఓదార్చారు. నాగమ్మ మృతి పార్టీకి తీరని లోటుగా అభివర్ణించారు. నివాళులర్పించిన వారిలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, కౌన్సిలర్లు తమ్మినేని సుజాత శ్రీరాం, దేవకి రాజీవ్, దేవరాజ్, శ్రీరాం సతీష్, రామనబోయిన శ్రీను, నక్కా రామకృష్ణా, దాసరి మురళీ, సయ్యద్ రిజ్వానా ఖాలక్, ఎస్‌కే జాస్మిన్ షఫీ, చింతం శ్రీను, పులి శ్రీను, పట్టణ యూత్ అధ్యక్షుడు డాక్టర్ రసూల్, సిరువ గోవర్ధన్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, ఎంఎస్ శ్రీను, రామసుబ్బారెడ్డి, గోబ్బిళ్ల శ్రీను తదితరులు ఉన్నారు.

నేడు కొండపిలో విద్యుత్ అదాలత్

సింగరాయకొండ: కొండపి మండల కేంద్రంలోని పొదిలి రోడ్డులో గుడిపల్లి చందు కళ్యాణ మండపంలో మంగళవారం ఉదయం నియోజకవర్గ స్థాయి విద్యుత్ వినియోగదారుల అదాలత్, అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఆ శాఖ ఏడీఈ పి.యుగంధర్ తెలిపారు. ఏపీసీపీడీసీఎల్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎస్.విక్టర్ ఇమ్మానుయేలు, సాంకేతిక సభ్యులు కె.వెంకటకృష్ణ, ఆర్థిక సభ్యులు ఆర్‌సీహెచ్ శ్రీనివాసరావు, స్వతంత్ర సభ్యురాలు ఎ.సునీత పాల్గొంటారని పేర్కొన్నారు. కందుకూరు డీఈ ఎ.వీరయ్యతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల విద్యుత్ శాఖ అధికారులు పాల్గొంటారని ఆయన వివరించారు. విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను రాతపూర్వకంగా తెలిపి పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

పొలాల్లో కారు బోల్తా

- ఉపాధ్యాయుడికి తృటిలో తప్పిన ప్రమాదం



పొలాల్లో బోల్తా పడిన కారు

మర్రిపూడి: కారు అదుపు తప్పి రోడ్డు పక్కన పొలాల్లో బోల్తా పడిన సంఘటన మర్రిపూడి మండలంలోని గార్లపేట పంచాయతీ పరిధిలోని కొత్తూరు సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు.. సన్నమూరు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నాగేశ్వరరావు ఒంగోలులో నివాసం ఉంటున్నారు. రోజూ తన కారులో ఒంగోలు నుంచి పాఠశాలకు వచ్చి విధులు నిర్వహిస్తున్నారు. కనిగిరిలోని ఓ ప్రైవేట్ కళాశాలలో పార్ట్ టైం విధులు నిర్వర్తించడంతో పాటు డీఎస్సీ కోచింగ్ సైతం ఇస్తున్నట్లు సమాచారం. కనిగిరి నుంచి సన్నమూరులో పాఠశాలకు వస్తున్న సమయంలో కొత్తూరు వద్ద కారు అదుపు తప్పి బోల్తా కొట్టింది. స్థానిక రైతులు గమనించి పొలాల్లో పడి ఉన్న కారును పైకి లేపి ఉపాధ్యాయుడికి సపర్యలు చేశారు. కారులో ఉన్న మరో ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలైనట్లు సమాచారం.

పొద పోయింది.. వ్యథ తీరింది


సాక్షి ఎఫెక్ట్..



నేడు.. బాగు చేయించిన దృశ్యం

టంగుటూరు: మండలంలోని మర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ముళ్లపొదలు పెరగడంపై ‘పొదలమాటున పొంచి ఉన్న ప్రమాదం’ శీర్షికన సాక్షిలో ప్రచురించిన కథనంపై అధికారులు స్పందించారు. సోమవారం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఉన్న ముండ్ల చెట్లను పూర్తిగా తొలగించారు, అలాగే ప్రజలకు ప్రమాదము జరగకుండా వైర్లను కూడా తొలగించి, అవసరమైన మరమ్మతులు పూర్తి చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని టంగుటూరు విద్యుత్ శాఖ రూరల్ ఏఈ టి. చంద్రశేఖర్‌రావు తెలిపారు.

108 ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులు

టంగుటూరు: కురిచేడు మండలంలోని 108 అంబులెన్సు పైలెట్ ఆబిద్‌వలి అననుకూల పరిస్థితుల వల్ల మరణించిన నేపథ్యంలో వారి కుటుంబానికి తోటి ఉద్యోగులు అండగా నిలిచారు. జిల్లాలోని 108 అంబులెన్స్ డ్రైవర్లు అందరూ కలిసి 88 వేల రూపాయలు పోగు చేశారు. ఏఈఎంఎస్ యాజమాన్యం తరపున రూ.7 వేలు కలిపి మొత్తం 95 వేల రూపాయలను 108 ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కమిటీ ద్వారా అందించారు. జిల్లా కమిటీ అధ్యక్షుడు దుర్గా మస్తాన్‌వలి, ప్రధాన కార్యదర్శి గాలిరెడ్డి, ట్రెజరర్ కె.ఆదాం, పొదిలి డివిజన్ సభ్యుడు నరేష్, మస్తాన్‌వలి, మెహబూబ్ బాషా, కురిచేడు ఈఎంటీ యోహాన్, పైలెట్ రెహమాన్ పాల్గొన్నారు.

1003 పొగాకు బేళ్లు కొనుగోలు

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో సోమవారం 1003 బేళ్లు కొనుగోలయ్యాయి. కాకుటూరివారిపాలెం, తూర్పునాయుడుపాలెం గ్రామాల రైతులు 1161 బేళ్లను వేలానికి ఉంచగా వ్యాపారులు వివిధ కారణాలతో 158 బేళ్లు తిరస్కరించారు. గరిష్ట ధర రూ.358, కనిష్ట ధర రూ.205, సరాసరి ధర రూ.291.93 పలికింది. వేలంలో మొత్తం 46 మంది వ్యాపారులు పాల్గొన్నారని నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

కొండపి(సింగరాయకొండ): కొండపిలోని స్థానిక పొగాకు వేలం కేంద్రంలో సోమవారం సరాసరి ధర కేజీ రూ.300.17 పలికిందని ఇన్‌చార్జ్ వేలం నిర్వహణాధికారి వి.శివ కుమార్ ది గ్రేట్ తెలిపారు.

यूनियन बैंक Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు, ఆంజనేయ కాంప్లెక్స్, భాగ్యనగర్, 2వ లేన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ-వేలం అమ్మకం నోటీసు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకంగా తెలుపునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటర్ వద్ద తనఖాలో / ఛార్జిలో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సింగరాయకొండ బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారుల నుండి భౌతికంగా స్వాధీనం తీసుకోబడినవి, వాటిని సెక్యూర్డ్ క్రెడిటర్ "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & ఎక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతి ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి సొమ్ము దిగువ తెలిపిన మొత్తము + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారుల నుండి రాబట్టుకొనుటకు **తేది.29.08.2024** ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువ తెలుపబడినవి.

1) సింగరాయకొండ బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్: శ్రీ రాజీవ్ చక్రవర్తి | ఫోన్ : 82100 09657

ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-ఋణదారు(లు) : 1) శ్రీ గుండవరపు మోహన రావు, తండ్రి. జి. సుబ్బయ్య, దూబగుంట గ్రామం, కందుకూరు మండలం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-523105. 2) శ్రీమతి కొత్తూరి మధురవాణి, భర్త. కె. సత్యనారాయణ, ఇంటి నెం.13-1-2, విగ్ బజార్, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా-523105. 3) శ్రీ అత్తంటి నాగేంద్ర రావు, తండ్రి. ఎ. నారాయణ, దూబగుంట గ్రామం, కందుకూరు మండలం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-523105

డిమాండ్ నోటీసు తేది : 20.09.2023 — స్వాధీనం తీసుకున్న తేది : 01.02.2024

బకాయి మొత్తం : రూ.6,99,959/- (అక్షరాల ఆరు లక్షల తొంభై తొమ్మిది వేల తొమ్మిది వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తి వివరములు : ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, 22వ వార్డు, డి.నెం.22-2-30 దగ్గర, సర్వే నెం.274/2హెచ్ వద్ద గల 48 4/9 చ.గజాలు విస్తీర్ణంలోని ఖాళీ నివాసయోగ్యమైన స్థలం శ్రీమతి కొత్తూరి మధురవాణి గారికి చెందినది. హద్దులు : తూర్పు : 6 అడుగుల వెడల్పు గల బజార్, విస్తీర్ణం 25 అడుగులు, పడమర : 16 అడుగుల వెడల్పు గల బజార్, విస్తీర్ణం 22.9 అడుగులు, ఉత్తరం : కొప్పెర్ల వరలక్ష్మి గారి స్థలం విస్తీర్ణం 21 అడుగులు, దక్షిణం : గవర్నమెంట్ డొంక, విస్తీర్ణం 16.6 అడుగులు.

రిజర్వు ధర : రూ.10,20,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,02,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,200/-

2) **ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-ఋణదారు(లు) :** 1) శ్రీ కాకు రమేష్ బాబు, తండ్రి. కాకు సింగయ్య, చరకానిపాడు గ్రామం, గుడ్లూరు మండలం, ప్రకాశం జిల్లా-523281. 2) శ్రీ నల్లాపు రవి కుమార్, తండ్రి. వెంకట సుబ్బయ్య, బ్రాహ్మణ కాలనీ, పకీర్‌పాలెం, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101.

డిమాండ్ నోటీసు తేది : 26.09.2023 — స్వాధీనం తీసుకున్న తేది : 12.01.2024

బకాయి మొత్తం : రూ.16,55,148/- (అక్షరాల పదహారు లక్షల యాభై ఐదు వేల నూట నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తి వివరములు : ఐటమ్ నెం.1 : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, కనుమళ్ల గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.10, సర్వే నెం.380/1ఏ వద్ద గల 141.33 చ.గజాలు విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలం శ్రీ కాకు రమేష్ బాబు గారికి చెందినది. హద్దులు : తూర్పు : మసిపేని బర్షయ్య గారి భూమి, విస్తీర్ణం 24 అడుగులు, పడమర : 20 అడుగుల వెడల్పు రోడ్డు, విస్తీర్ణం 24 అడుగులు, ఉత్తరం : ప్లాట్ నెం.9 యొక్క స్థలం, విస్తీర్ణం 53 అడుగులు, దక్షిణం : సి.హెచ్ వెంకటేశ్వర్లు మరియు ఓ. లక్ష్మీ నారాయణ గార్ల రహదారి ఫార్మాటింగ్, విస్తీర్ణం 53 అడుగులు.

ఐటమ్ నెం.2 : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, కనుమళ్ల గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.11, సర్వే నెం. 380/1ఏ వద్ద గల 152.7 చ.గజాలు విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలం శ్రీ కాకు రమేష్ బాబు గారికి చెందినది. హద్దులు : తూర్పు : 20 అడుగుల వెడల్పు రోడ్డు, విస్తీర్ణం 25 అడుగులు, పడమర : 20 అడుగుల వెడల్పు రోడ్డు, విస్తీర్ణం 25 అడుగులు, ఉత్తరం : ప్లాట్ నెం.12 యొక్క స్థలం, విస్తీర్ణం 55 అడుగులు, దక్షిణం : సి.హెచ్ వెంకటేశ్వర్లు మరియు ఓ. లక్ష్మీ నారాయణ గార్ల రహదారి ఫార్మాటింగ్, విస్తీర్ణం 53 అడుగులు.

ఐటమ్ నెం.3 : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, కనుమళ్ల గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.12, సర్వే నెం. 380/1ఏ వద్ద గల 146.6 చ.గజాలు విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలం శ్రీ కాకు రమేష్ బాబు గారికి చెందినది. హద్దులు : తూర్పు : 20 అడుగుల వెడల్పు రోడ్డు, విస్తీర్ణం 24 అడుగులు, పడమర : 20 అడుగుల వెడల్పు రోడ్డు, విస్తీర్ణం 24 అడుగులు, ఉత్తరం : ప్లాట్ నెం.13 యొక్క స్థలం, విస్తీర్ణం 55 అడుగులు, దక్షిణం : ప్లాట్ నెం.11 యొక్క స్థలం, విస్తీర్ణం 55 అడుగులు.

రిజర్వు ధర : రూ.12,65,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,26,500/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.12,650/-

3) **ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-ఋణదారు(లు) :** 1) శ్రీ కనుమర్తి వెంకటరావు, తండ్రి. కనుమర్తి లక్ష్మి నరసింహం, ఇంటి నెం.4-117, యస్‌సి కాలనీ, మూలగుంటపాడు, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101. 2) శ్రీ గుండాల విజయభాస్కర్ రెడ్డి, తండ్రి. గుండాల వెంకటేశ్వర రెడ్డి, వెంకటేశ్వర గిరిజన కాలనీ, మూలగుంటపాడు గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా-523101.

డిమాండ్ నోటీసు తేది : 06.07.2023 — స్వాధీనం తీసుకున్న తేది : 16.12.2023

బకాయి మొత్తం : రూ.20,07,131/- (అక్షరాల ఇరవై లక్షల ఏడు వేల నూట ముప్పై ఒక్క రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, పెద్దచెర్లోపల్లి గ్రామం @ కొమ్మలాటపల్లి, సర్వే నెం.55 లోని ప్లాటు నెం.50 మరియు 51 లలోని 480 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ ఇంటి ప్లాటు యాజమాన్యం శ్రీ గుండాల విజయభాస్కర్‌రెడ్డి, తండ్రి : జి.వెంకటేశ్వర రెడ్డి గారికి చెందినది. **హద్దులు :** తూర్పు : ప్లాటు నెం.లు 60 మరియు 61 ల స్థలము, పడమర : 20 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం : ప్లాటు నెం.52 యొక్క స్థలము, దక్షిణం : 30 అడుగుల వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర : రూ.11,58,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,15,800/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.11,580/-

4) **ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-ఋణదారు(లు) :** 1) శ్రీ కొల్లూరి సుధాకర్, తండ్రి. కె. హరినారాయణ, టాటా ఆఫీస్ వీధి, సింగరాయకొండ గ్రామం, ప్రకాశం జిల్లా-523101. 2) శ్రీ మారుబోయిన వెంకట రావు, తండ్రి. ఎమ్. మాలకొండయ్య, మసీదు వీధి, సింగరాయకొండ గ్రామం, ప్రకాశం జిల్లా-523101.

డిమాండ్ నోటీసు తేది : 27.09.2023 — స్వాధీనం తీసుకున్న తేది : 12.01.2024

బకాయి మొత్తం : రూ.13,56,289/- (అక్షరాల పదమూడు లక్షల యాభై ఆరు వేల రెండు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, సోమరాజుపల్లి గ్రామం & పంచాయితీ, ప్లాట్ నెం.25 మరియు 26, సర్వే నెం.594/బి2 వద్ద గల 325.00 చ.గజాలలోని ఖాళీ ఇంటి స్థలం శ్రీ కొల్లూరి సుధాకర్ గారికి చెందినది. హద్దులు : తూర్పు : 20 అడుగుల రోడ్డు, విస్తీర్ణం 53 అడుగులు, పడమర : ప్లాట్ నెం.24, విస్తీర్ణం 64 అడుగులు, ఉత్తరం : వారణ కాలువ, విస్తీర్ణం 50 అడుగులు, దక్షిణం : ప్లాట్ నెం.24, విస్తీర్ణం 50 అడుగులు.

రిజర్వు ధర : రూ.9,95,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.99,500/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.9,950/-

5) **ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-ఋణదారు(లు) :** 1) శ్రీమతి కోమట్ల లక్ష్మీ భారతి, భర్త. కె. రాజశేఖర్ రెడ్డి, ఇంటి నెం.5-238/ఎ, జిల్లా హై స్కూల్ దగ్గర, బైరాగిమఠం, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101. 2) శ్రీ గుండాల విజయ భాస్కర్ రెడ్డి, తండ్రి. జి. వెంకటేశ్వర రెడ్డి, ఇంటి నెం.4-40, వెంకటేశ్వర గిరిజన కాలనీ, మూలగుంటపాడు, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101.

డిమాండ్ నోటీసు తేది : 21.09.2023 — స్వాధీనం తీసుకున్న తేది : 12.01.2024

బకాయి మొత్తం : రూ.19,81,638/- (అక్షరాల పంతొమ్మిది లక్షల ఎనభై ఒక్క వేల ఆరు వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, పాకల ఊళ్లపాలెం గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.655 మరియు 657 వద్ద గల 484 చ.గజాలు విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలం శ్రీమతి కోమట్ల లక్ష్మీ భారతి గారికి చెందినది. హద్దులు : తూర్పు : కోమట్ల ప్రతాప్ రెడ్డి గారి స్థలం, పడమర : విశాఖపట్నం బాల్ బొంక్ స్థలం, ఉత్తరం : 12 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం : జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లే గ్రౌండ్ యొక్క ప్రహరీ గోడ.

రిజర్వు ధర : రూ.13,43,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,34,300/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.13,430/-

6) **ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-ఋణదారు(లు) :** 1) శ్రీ కోమట్ల ప్రతాప్ రెడ్డి, తండ్రి. కె. రాజశేఖర్ రెడ్డి, ఇంటి నెం.5-238/ఎ, జిల్లా హై స్కూల్ దగ్గర, బైరాగిమఠం, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101. 2) శ్రీ ఆలవాల తిరుమల రెడ్డి, తండ్రి. ఎ. సుధాకర్ రెడ్డి, ఇంటి నెం.1-56, మూలగుంటపాడు గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా-523101.

డిమాండ్ నోటీసు తేది : 27.09.2023 — స్వాధీనం తీసుకున్న తేది : 12.01.2024

బకాయి మొత్తం : రూ.19,90,256/- (అక్షరాల పంతొమ్మిది లక్షల తొంభై వేల రెండు వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, పాకల గ్రామం, సర్వే నెం.655 మరియు 657 వద్ద గల 435.60 చ.గజాలు విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలం శ్రీ కోమట్ల ప్రతాప్ రెడ్డి గారికి చెందినది. హద్దులు : తూర్పు : పుల్లా శ్రీనివాసులు గారి స్థలం, పడమర : కోమట్ల లక్ష్మీ భారతి గారి స్థలం, ఉత్తరం : 12 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం : జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లే గ్రౌండ్ యొక్క ప్రహరీ గోడ.

రిజర్వు ధర : రూ.12,09,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,20,900/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.12,090/-

7) **ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-ఋణదారు(లు) :** 1) శ్రీ కోటు ప్రసాద్, తండ్రి. కోటు రమణయ్య, ఇంటి నెం.1-98, రామన్నపాలెం గ్రామం, పొన్నలూరు మండలం, ప్రకాశం జిల్లా-523109. 2) శ్రీమతి అత్తంటి భారతి, భర్త. ఎ నాగేంద్రరావు, 24-2-65, దూబగుంట గ్రామం, కందుకూరు మండలం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-523105.

డిమాండ్ నోటీసు తేది : 26.07.2023 — స్వాధీనం తీసుకున్న తేది : 16.12.2023

బకాయి మొత్తం : రూ.21,88,924/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల ఎనభై ఎనిమిది వేల తొమ్మిది వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తి వివరములు : ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, 24వ వార్డు, సమీప డి.నెం.24-2-67/3, అసెస్‌మెంట్ నెం.1033015024, సర్వే నెం.51/16 లో 169 7/9 చ.గజాల విస్తీర్ణం గల ఆర్‌సిసి రూఫ్ నివాస భవనం యాజమాన్య ఆస్తి శ్రీమతి అత్తంటి భారతి గారికి చెందినది. **హద్దులు :** తూర్పు : మున్సిపాలిటీ రోడ్, విస్తీర్ణం 23.6 అడుగులు, పడమర : అత్తంటి శ్రీహరి నాయుడు గారి ఇల్లు, విస్తీర్ణం 23.6 అడుగులు, ఉత్తరం : అత్తంటి శ్రీనివాసరావు గారి స్థలం, విస్తీర్ణం 65 అడుగులు, దక్షిణం : మున్సిపాలిటీ రోడ్, విస్తీర్ణం 65 అడుగులు.

రిజర్వు ధర : రూ.14,04,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,40,400/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.14,040/-

8) **ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-ఋణదారు(లు) :** 1) శ్రీమతి మోపరాటి వెంకట రత్నమ్మ, భర్త. ఎమ్ మాధవరావు, ఇంటి నెం.21-09, చౌటపాలెం గ్రామం మరియు పోస్టు, పొన్నలూరు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523109. 2) శ్రీ తన్నీరు వెంకట ప్రతాప్, తండ్రి. టి వెంకటేశ్వర్లు, 7-378, శ్రీరామ్ నగర్, నర్రెపాలెం, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101.

డిమాండ్ నోటీసు తేది : 26.07.2023 — స్వాధీనం తీసుకున్న తేది : 16.12.2023

బకాయి మొత్తం : రూ.17,39,364/- (అక్షరాల పదిహేడు లక్షల ముప్పై తొమ్మిది వేల మూడు వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

షెడ్యూల్ ఆస్తి వివరములు : ప్రకాశం జిల్లా, కొమ్మలపల్లి @ పెదచెర్లోపల్లి గ్రామం, ప్లాట్ నెం.45 మరియు 46, సర్వే నెం.55 లో 480 చ.గజాల విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం యాజమాన్య ఆస్తి శ్రీ తన్నీరు వెంకట ప్రతాప్ గారికి చెందినది. **హద్దులు :** తూర్పు : ప్లాట్ నెం.లు 65 మరియు 66 స్థలం, పడమర : రోడ్, ఉత్తరం : ప్లాట్ నెం.47 స్థలం, దక్షిణం : ప్లాట్ నెం.44 స్థలం.

రిజర్వు ధర : రూ.11,58,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,15,800/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.11,580/-

9) **ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-ఋణదారు(లు) :** 1) శ్రీమతి తన్నీరు మంగమ్మ యొక్క చట్టబద్ధమైన వారసులు, భర్త. టి. వెంకటేశ్వర్లు, ఊళ్లపాలెం కట్టింగ్ రోడ్డు, సింగరాయకొండ గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా-523101. 2) శ్రీ తన్నీరు వెంకట ప్రతాప్, తండ్రి. టి. వెంకటేశ్వర్లు, 7-378, శ్రీరామ్ నగర్ నర్రె పాలెం, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101.

డిమాండ్ నోటీసు తేది : 30.09.2023 — స్వాధీనం తీసుకున్న తేది : 12.01.2024

బకాయి మొత్తం : రూ.17,95,411/- (అక్షరాల పదిహేడు లక్షల తొంభై ఐదు వేల నాలుగు వందల పదకొండు రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తి వివరములు : ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, 2వ బ్లాక్, 7వ వార్డు, డి.నెం.7-2-111, ప్లాట్ నెం.లు.16 మరియు 17, సర్వే నెం.769/1 వద్ద గల 240 చ.గజాల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలం శ్రీమతి తన్నీరు మంగమ్మ గారికి చెందినది. **హద్దులు :** తూర్పు : 20 అడుగుల వెడల్పు గల బజార్, విస్తీర్ణం 54 అడుగులు, పడమర : ప్లాట్ నెం.12 యొక్క స్థలం కొంతవరకు మరియు ప్లాట్ నెం.13 యొక్క స్థలం కొంతవరకు, విస్తీర్ణం 13 అడుగులు, ఉత్తరం : ప్లాట్ నెం.15 యొక్క స్థలం, విస్తీర్ణం 40 అడుగులు, దక్షిణం : ప్లాట్ నెం.18 యొక్క స్థలం, విస్తీర్ణం 40 అడుగులు.

రిజర్వు ధర : రూ.12,40,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,24,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.12,400/-

10) **ఋణగ్రహీత(లు)/సహ-ఋణదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) :** 1) శ్రీ వంకాయలపాటి ప్రసాద్, తండ్రి. వి. శ్రీరాములు, అంతసాగరం గ్రామం, కందుకూరు మండలం, నెల్లూరు జిల్లా-523105. 2) శ్రీ అత్తంటి నాగేంద్రరావు, తండ్రి. ఎ. నారాయణ, ఇంటి నెం.24-2-65, దూబగుంట, కందుకూరు మండలం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-523105

డిమాండ్ నోటీసు తేది : 26.07.2023 — స్వాధీనం తీసుకున్న తేది : 16.12.2023

బకాయి మొత్తం : రూ.10,58,358/- (అక్షరాల పది లక్షల యాభై ఎనిమిది వేల మూడు వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తి వివరములు : ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ సమీపాన, ప్లాట్ నెం.42, సర్వే నెం.133/2 మరియు 133/3 లో 524 8/9 చ.గజాల విస్తీర్ణం గల ఖాళీ ఇంటి స్థలం యాజమాన్య ఆస్తి శ్రీ వంకాయలపాటి ప్రసాద్ గారికి చెందినది. **హద్దులు :** తూర్పు : 25 అడుగుల వెడల్పు రోడ్, విస్తీర్ణం-47 అడుగులు, పడమర : కపిల బావి, విస్తీర్ణం - 53 అడుగులు, ఉత్తరం : ఘంటూరి శంకరయ్య మరియు ఇతరుల స్థలం కొంతమేర మరియు 13 ఐటమ్ కొంతమేర విస్తీర్ణం-97 అడుగులు, దక్షిణం : ప్లాట్ నెం.41 స్థలం, విస్తీర్ణం-104 అడుగులు.

రిజర్వు ధర : రూ.11,30,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,13,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.11,300/-

11) **ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-ఋణదారు(లు) :** 1) వ్యాపార చిరునామా: మెస్సర్స్ వెంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్, పార్ట్‌నర్స్ : 1) శ్రీ రావి వెంకటేశ్వర్లు, మేనేజింగ్ పార్ట్‌నర్, 2) శ్రీమతి పెన్మెంచి సుబ్బాయమ్మ, పార్ట్‌నర్, రిజిష్టర్డు/పరిపాలన కార్యాలయం: డి.నెం.1.47, శివాలయం దగ్గర, టంగుటూరు-523274, ప్రకాశం జిల్లా. యూనిట్/వర్క్స్ : ప్లాట్ నెం.97 & 98, ఇండస్ట్రియల్ పార్కు, సింగరాయకొండ-523101. 2) శ్రీ ఆర్.వెంకటేశ్వర్లు, డి.నెం.1.47, శివాలయం దగ్గర, టంగుటూరు-523274, ప్రకాశం జిల్లా. 3) శ్రీమతి పి సుబ్బాయమ్మ, డి.నెం.1.47, శివాలయం దగ్గర, టంగుటూరు-523274, ప్రకాశం జిల్లా. 4) శ్రీ రావి రమణయ్య, డి.నెం.1.47, శివాలయం దగ్గర, టంగుటూరు-523274, ప్రకాశం జిల్లా. 5) శ్రీమతి రావి సుబ్బారత్నమ్మ, డి.నెం.1.47, శివాలయం దగ్గర, టంగుటూరు-523274, ప్రకాశం జిల్లా.

డిమాండ్ నోటీసు తేది : 05.04.2021 — స్వాధీనం తీసుకున్న తేది : 09.07.2021

బకాయి మొత్తం : రూ.4,89,43,244/- (అక్షరాల నాలుగు కోట్ల ఎనభై తొమ్మిది లక్షల నలభై మూడు వేల రెండు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తి వివరములు : ఆస్తి నెం.1 : సింగరాయకొండ, ఇండస్ట్రియల్ పార్కు వద్ద సర్వే నెం.1, ప్లాట్ నెం.97 & 98 వద్ద 4927.52 చ.గజాల విస్తీర్ణం గల భూమి మరియు భవనము (షెడ్‌తో కలిపి) మెస్సర్స్ వెంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్ వారికి చెందినది. **హద్దులు :** తూర్పు : రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం.99, పడమర : ప్లాట్ నెం.88 & 90, ఉత్తరం : రోడ్డు

రిజర్వు ధర : రూ.95,84,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.9,58,400/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.95,840/-

ఆస్తి నెం.2 : ప్రకాశం జిల్లా, టంగుటూరు గ్రామం & పంచాయితీ, తూర్పు ముఖంగా అలకూరపాడు రోడ్డు, సర్వే నెం.901/3, డి.నెం.1-83 దగ్గరలో, వార్డు నెం.1 వద్ద 697.00 చ.గజాల విస్తీర్ణం గల నివాస స్థలం శ్రీ ఆర్.వెంకటేశ్వర్లు గారికి చెందినది. **హద్దులు :** తూర్పు : అలకూరపాడు రోడ్డు, దక్షిణం : ఆర్.సుబ్బారావు గారి ఆస్తి, పడమర : పంచాయితీ రోడ్డు, ఉత్తరం : రాయన శైనూబీ గారి యొక్క ఆస్తి.

రిజర్వు ధర : రూ.17,34,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,73,400/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.17,340/-

ఆస్తి నెం.3 : ప్రకాశం జిల్లా టంగుటూరు గ్రామం & మండలం, అయ్యప్ప గుడి దగ్గరలో (శివాలయం వీధి), డి.నెం.1-30 సమీపంలో, సర్వే నెం.1255 వద్ద 334.00 చ.గజాల విస్తీర్ణం గల నివాస స్థలం శ్రీ ఆర్.వెంకటేశ్వర్లు గారికి చెందినది. హద్దులు : తూర్పు: కోష్ట, దక్షిణం: శ్రీ రావి సుబ్బారావు గారి ఆస్తి, పడమర : పంచాయితీ రోడ్డు, ఉత్తరం : పంచాయితీ రోడ్డు.

రిజర్వు ధర : రూ.8,32,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.83,200/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.8,320/-

ఆస్తి నెం.4 : ప్రకాశం జిల్లా, టంగుటూరు గ్రామం & మండలం, మూసి రివర్ దగ్గర, కె విద్యగుంట డొంక రోడ్, రావివారిపాలెం ఏరియా, సబ్ డివిజన్ నెం.1100/1, సర్వే నెం.1100 లో ఎకరా.2.3575 సెంట్ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం శ్రీ రావి వెంకటేశ్వర్లు గారికి చెందినది. హద్దులు : తూర్పు: రావి సుబ్బారావు & ఇంజయ్య భూమి, దక్షిణం: రావి సుబ్బారావు గారి భూమి, పడమర : డొంక, ఉత్తరం : రావి సుబ్బ కమలాకరరావు గారి భూమి.

రిజర్వు ధర : రూ.39,69,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3,96,900/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.39,690/-

ఆస్తి నెం.5 : ప్రకాశం జిల్లా, టంగుటూరు గ్రామం & మండలం, మూసి రివర్ దగ్గర, కె విద్యగుంట డొంక రోడ్, రావివారిపాలెం ఏరియా, సబ్ డివిజన్ నెం.1102/2, సర్వే నెం.1102 లో ఎకరా.1.8868 సెంట్ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం శ్రీ రావి వెంకటేశ్వర్లు గారికి చెందినది. హద్దులు : తూర్పు : రావి సుబ్బారావు గారి భూమి, దక్షిణం : రావి సుబ్బారావు గారి భూమి, పడమర : డొంక, ఉత్తరం : పసుపులేటి కోటయ్య గారి భూమి.

రిజర్వు ధర : రూ.31,73,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3,17,300/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.31,730/-

12) దర్శి బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్: శ్రీ ప్రతాప్ రెడ్డి | ఫోన్ : 99524 28320

ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-ఋణదారు(లు) : 1) మెస్సర్స్ శ్రీ లక్ష్మి ట్రేడర్స్, ఏకైక ప్రొప్రైటర్: శ్రీ ఇస్తలమూడి చెన్నారెడ్డి, డి.నెం.14-404/34, సర్వే నెం.340/4ఏ, అంజలి కాలనీ, దర్శి పంచాయితీ ఏరియా, అద్దంకి రోడ్డు, దర్శి గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523247. 2) శ్రీ ఇస్తలమూడి చెన్నారెడ్డి, తండ్రి : బ్రహ్మారెడ్డి, చిరునామా 1 : డి.నెం.14-171ఏ, పుచ్చలమిట్ట, దర్శి గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా-523271. చిరునామా 2 : సర్వే నెం.726/1, 726/2, ప్లాట్ నెం.లు.36,37,73 & 74, ఉసిఆర్ మోడల్ విలేజ్ వెంచర్, చింతలపాలెం రోడ్డుకు దక్షిణం వైపున మరియు దగ్గరలో, దర్శి (గ్రామం & మండలం), ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523247. 3) శ్రీమతి మూలే శ్యామల, భర్త: మూలే గోపాలరెడ్డి, చిరునామా : సర్వే నెం.726/1, 726/2, ప్లాట్ నెం.లు.29,30,80 & 81, ఉసిఆర్ మోడల్ విలేజ్ వెంచర్, చింతలపాలెం రోడ్డుకు దక్షిణం వైపున మరియు దగ్గరలో, దర్శి (గ్రామం & మండలం), ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523247. 4) శ్రీ మూలే గోపాలరెడ్డి, తండ్రి: మూలే రత్తయ్య, చిరునామా 1 : సర్వే నెం.726/1, 726/2, ప్లాట్ నెం.లు.29, 30, 80 & 81, ఉసిఆర్ మోడల్ విలేజ్ వెంచర్, చింతలపాలెం రోడ్డుకు దక్షిణం వైపున మరియు దగ్గరలో, దర్శి (గ్రామం & మండలం), ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523247, చిరునామా 2 : డి.నెం.14/215/1, ఆటోనగర్ దగ్గరలో, అద్దంకి రోడ్డు, పుచ్చలమిట్ట, దర్శి గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523247.

డిమాండ్ నోటీసు తేది : 05.04.2021 — స్వాధీనం తీసుకున్న తేది : 27.07.2021

బకాయి మొత్తం : రూ.1,65,96,052/- (అక్షరాల ఒక కోటి అరవై ఐదు లక్షల తొంభై ఆరు వేల యాభై రెండు రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

